RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 224 బుధవారం, ఆగస్టు 26, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# కేంద్ర కేబినెట్‌లో భారీ ప్రక్షాళన

## కొత్త మంత్రులు ఎవరు వీరికి ఉద్వాసన తప్పదా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులకు రంగం సిద్ధమవుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఈ మార్పులు, చేర్పులు ఉంటాయని భావించినా ప్రధాని మోడీ బీజీ షెడ్యూల్ కారణంగా సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో త్వరలో కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ప్రధాని మోడీ జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో ముఖ్యంగా యువత, ప్రాంతీయ సమతౌల్యత, అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లభించనున్నట్లు తెలుస్తోంది.బీజేపీ ఇప్పటికే జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో హర్ష్ మల్హోత్రా, పంకజ్ చౌదరి వంటి వారిని ఢిల్లీ, యూపీ రాష్ట్ర శాఖలకు అధ్యక్షులుగా నియమించారు. అలాగే సీనియర్ మంత్రి పీయూష్ గోయల్ ను సైతం బీజేపీ కోశాధికారిగా నియమించారు. దీంతో ఈ మంత్రుల స్థానాలు ఖాళీ అయినట్లేనని భావిస్తున్నారు. వీరు



కాకుండా ఇప్పటికే రాజ్యసభ పదవీకాలం ముగిసిన జార్జి కురియన్, రవ్ నీత్ సింగ్ బిట్టూలు మంత్రి పదవులకు రాజీనామా చేశారు. ఈ నవంబర్ లో పెట్రోలియం మంత్రి హర్దీప్ పూరీ పదవీకాలం కూడా ముగియనుంది. దీంతో ఆయన్నూ తప్పించే అవకాశం ఉంది. ఇలా కేబినెట్లో 12 ఖాళీలు రాబోతున్నాయి. దీంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, 2029 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ జరగనుంది. ఈసారి కేబినెట్ విస్తరణలో యువతకు, మహిళలకు మరింత ప్రాధాన్యత లభించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్ర కేబినెట్‌లో ఏపీకి చెందిన రామ్మోహన్ నాయుడు అత్యంత పిన్న వయస్కుడైన మంత్రిగా కొనసాగుతున్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, పశ్చిమ బెంగాల్ వంటి కీలక రాష్ట్రాల్లో పార్టీ పునాదిని పటిష్టం చేసుకునేందుకు ఆయా రాష్ట్రాల నేతలకు ప్రాతినిధ్యం లభిం చనుంది. మహారాష్ట్ర నుంచి శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేను తీసుకోనున్నారు. ప్రస్తుతం అమిత్ షా, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి వంటి దాదాపు 14 మంది కీలక మంత్రులు ఒకటి కంటే ఎక్కువ శాఖల బాధ్యతలను మోస్తున్నారు. ఈ భారాన్ని తగ్గించేందుకు కొన్ని శాఖలను కొత్తగా చేరే వారికి బదిలీ చేసే అవకాశం ఉంది.

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను

# వేగవంతం చేయండి..

### - సీఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్టు 25:** మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహి ంచారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిం చారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు.ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు.ఈరోజు(మంగళవారం)బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, కమిషనర్ సర్ఫరాజ్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదు..

# విదేశీ విద్యంటే నమ్మేదెలా

### : బండి సంజయ్



**హైదరాబాద్, ఆగస్టు 25:** కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు.'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరి ంచడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటి? ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరి జన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్య మంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' కురిపించారు.

## యూఎస్ పర్యటనపై సీఎం రేవంత్

# క్లారిటీ ఇవ్వాలి

### : కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు.

## వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత

# గడువులో పూర్తి చేయాలి

### : మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి



హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.ప్రతి మొక్కను సంరక్షించాలి..మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యా ర్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

## రైతుల భూములు రైతులకే

# పల్లెల్లో పండుగ వాతావరణం



**తమిళ్‌నాడు :** కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన ప్రతిపాదిత పరందూర్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ విషయంలో విజయ్ తుది నిర్ణయం తీసుకు న్నారు. పరందూర్‌లో నూతన విమానాశ్రయం నిర్మించాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తోన్నామని తేల్చి చెప్పారు. ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తే వందల హెక్టార్లల్లో పంట నష్టపోవాల్సి ఉంటు ందని, స్థానికులను ఖాళీ చేయించి, వారికి ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రోత్సహించబోమని స్పష్టం చేశారు.చెన్నై సమీపంలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి వ్యవసాయేతర ప్రాంతాలను పరిశీలిస్తున్నామని, ఇందుకోసం ఇప్పటికే కొన్ని ప్రదేశాలను కూడా ప్రాథమికంగా గుర్తించామని విజయ్ వివరించారు. చెన్నై మీనంబాక్కం ఎయిర్ పోర్ట్ లో కొత్తగా అయిదో టెర్మినల్ నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడతామని అన్నారు. దీనివల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండబోవనీ, వారి భూములు వారికే చెందుతాయని అన్నారు.పరందూర్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌ను నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంపై స్థానికులు, ఆందోళన కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తోన్నారు.

# ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్..

## వీసా ఫీజు పెంచుతూ ప్రతిపాదనలు..



**వాషింగ్టన్:** అమెరికాలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న విదేశీ నిపుణులకు ట్రంప్ ప్రభుత్వం మరోసారి భారీ షాక్ ఇచ్చింది. కొత్తగా జారీ చేసే ఎ-1దీ వీసాలపై 1,03,265 డాలర్ల (సుమారు రూ.86 లక్షలు) ఫీజు విధించే ప్రతిపాదనను సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎ-1దీ వీసాదారుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదనపై ఆసక్తి నెలకొంది.కొత్త ఎ-1దీ వీసాలకు 1,03,265 డాలర్ల ఫీజు విధించాలని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. తాజా ప్రతిపాదనపై 30 రోజులపాటు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించనున్నారు. అనంతరం నిబంధనను ఖరారు చేసే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ ఏడాది చివరి నాటికి కొత్త ఫీజు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. గతేడాది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్ల ఫీజును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, ఆ నిర్ణయాన్ని ఫెడరల్ కోర్టు అడ్డుకోవడంతో ప్రస్తుతం న్యాయపరమైన వివాదం కొనసాగుతోంది.భారతీయులపైనే ఎక్కువ ప్రభావం..అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజినీరింగ్, విద్య, పరిశోధన వంటి ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాల్లోకి విదేశీ నిపుణులను తీసుకునేందుకు వీసాలను ఉపయోగిస్తాయి. ఏటా 65 వేల సాధారణ ఉంటాయి.

## ఏపీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల

# చుట్టూ తిరగాల్సిన పనిలేదు..

**అమరావతి :** ఏపీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

ఏపీ ప్రజలకు ఆన్‌లైన్ సేవలు మరింత సులభతరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పని లేకుండా సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా అందిస్తున్న 1,204 సేవలకు సంబంధించి డేటా ఎంట్రీ సమాచారాన్ని మరింత సంక్షిప్తం చేయాలన్నారు. ఆర్టీజీఎస్ సమీక్షలో వివిధ శాఖల పనితీరు, పురోగతి గురించి ఆరా తీశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పనిలేకుండా ఆన్‌లైన్ సేవలు సులభతరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. దీని కోసం ఏఐ అసిస్టెంట్, డిజి వెరిఫై, డేటా లేక్, బ్లాక్‌చైన్ వంటి సాంకేతికతలను వినియోగించుకోవాలని అధికారుల్ని ఆదేశించారు.



ప్రజలు ఇకపై ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సేవలు అందించాలన్నారు. సీఎం చంద్రబాబు అమరావతి సచివాలయంలోని ఆర్టీజీఎస్ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల పనితీరు, పురోగతిపై సమీక్ష చేశారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1204 సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.. ఈ సేవలకు సంబంధించిన డేటా ఎంట్రీ సమాచారాన్ని సంక్షిప్తం చేయాలన్నారు. సర్టిఫికెట్స్ అప్‌లోడ్ చేయకుండా డేటా ఇంటిగ్రేషన్ చేయాలని సూచించారు .రాష్ట్రవ్యాప్తంగా సాగులో ఉన్న పంటలకు అవసరమైన నీళ్లు అందేలా చూడాలని.. ప్రజలకు తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు చంద్రబాబు. ఇంకా చాలామంది రైతులు వ్యవసాయం మొదలుపెట్టలేదని.. అలాంటి చోట్ల వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతుల్ని ప్రోత్సహించాలన్నారు. రైతుల కోసం ఎప్పటికప్పుడు క్రాప్ అలర్ట్స్ మెసేజ్‌లుపంపాలని సూచించారు. అధికారులు క్రాప్ అలర్ట్స్‌పై తీసుకునే చర్యల్ని పర్యవేక్షించాలన్నారు. సెప్టెంబరు నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించగలమని

ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

# నరకప్రాయంగా కంకల్ – లాల్‌పాడు ప్రయాణం..

- ప్రమాదాలు జరుగుతున్న.. పట్టింపు లేని ఎమ్మెల్యే..
- నిర్లక్ష్యం వీడి వెంటనే పనులు పూర్తి చేయాలంటున్న.. ప్రజలు
- కోట్లలో అప్పులు చేశాం.. బిల్లులు రావడం లేదు.. కాంట్రాక్టర్ ఆవేదన
- నిలిచిన బిల్లులు.. ఆగిన రోడ్డు..?

లీడర్ల నిర్లక్ష్యం.. ప్రయాణికుల నరకం



లాల్ పాడ్ - కంకల్ రోడ్డు పరిస్థితి

**పూడూరు, ఆగస్టు 26 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అసంపూర్తి రోడ్డు నిర్మాణం తరచూ ప్రమాదాలు.. బిల్లులు రాక.. అర్ధాంతరంగా నిలిచిన పనులు.. అధికారులు పాలకుల నిర్లక్ష్య పై తీవ్ర విమర్శలు చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు, వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కంకల్ గ్రామం నుండి లాల్‌పాడు వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఏళ్ళు గడుస్తున్నా పూర్తికాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం ప్రారంభమై సుమారు మూడేళ్లు కావోస్తున్నా పనులు అరకొరగానే నిలిచిపోవడంపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వారు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ?కంకల్ -- లాల్‌పాడు మధ్య రోడ్డు నిర్మాణం సగం లోనే ఆగిపోవడంతో రహదారిపై గుంతలు, తేలిన కంకర తేలి ప్రమాదకరంగా మారింది. రోజువారీ ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అమాయకుల ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించడమంటే ప్రాణాలతో** చెలగాట మాడ డమేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన జ్వాలలు రోడ్డు పనులు పడకేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మరియు నాయకుల అలసత్వమే కారణమని కంకల్, లాల్‌పాడు గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఓట్ల కోసం వచ్చే నాయకులు.. ప్రజల ప్రాణాలు పోతుంటే ఎందుకు నోరు విప్పడం లేదు?" అని నిలదీస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన తమ రవాణా కష్టాలు మాత్రం తీరడంలేదని, స్థానిక నాయకుల నిర్లక్ష్యానికి ఈ రోడ్డే సజీవ సాక్ష్యమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**కోట్లలో అప్పులు చేశాం.. బిల్లులు రావడం లేదు: కాంట్రాక్టర్ ఆవేదన**

మరోవైపు ఈ రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ సైతం తన ఆవేదనను వ్యక్తం చేశారు. ?సుమారు 80 శాతానికి పైగా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడానికి కోట్లలో అప్పులు తెచ్చి వెచ్చించానని తెలిపారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి మూడు టోకెన్ నెంబర్లు వచ్చినప్పటికీ, ఇప్పటివరకు రూపాయి కూడా విడుదల కాలేదని వాపోయారు. ?చేసిన పనులకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందుకే మిగిలిన పనులను పూర్తి చేయలేకపో తున్నామని కాంట్రాక్టర్ స్పష్టం చేశారు. ?వెంటనే స్పందించాలి. ప్రభుత్వం, సంబంధిత కాంట్రాక్టర్ సమన్వయంతో తక్షణమే నిలిచిపో యిన బిల్లులను విడుదల చేసి, కంకల్ – లాల్‌పాడు డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ఎమ్మెల్యే స్పందించి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పెండింగ్ బకాయిలను విడుదల చేసేంతవరకు.. బిజెపి పోరాటం ఆగదు

**- బీజేపీ లడాయి' నిరాహార దీక్ష. కార్యక్రమంలో బిజెపి నాయకులు**

**పరిగి, ఆగస్టు 26 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని విద్యార్థుల తరపున రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు చేపట్టిన ఫీజుల బకాయి – బీజేపీ లడాయి నిరాహార దీక్ష మంగళ వారంతో రెండవ రోజుకు చేరింది. తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష నిర్వహిస్తున్నారు. ?ఈ నిరాహార దీక్షకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యూ. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి దీక్షా శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ?ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ, తెలంగాణలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం బాధ్యతగా



వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ?విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఈ లడాయి ఆగదని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు,కిసాన్ మోర్చాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

# గిరిజనుల సమగ్ర ప్రగతి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి..

**- తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం డిమాండ్**

**కుల్కచర్ల, ఆగస్టు 26 ( తెలంగాణ డైలి న్యూస్ ):** తెలంగాణలోని గిరిజన తండాలు, గూడాల సమగ్ర ప్రగతి కోసం ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, దానికి రూ. 5,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం ఆవిర్భావ సదస్సులో ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ శ్రీనివాస్ నాయక్,ఈ సందర్భంగా ఫోరం అధికారిక లోగోను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి ముందు ఉన్న విధంగా గిరిజన సర్పంచ్‌లకు పూర్తి పరిపాలనా అధికారాలు, స్వేచ్ఛను కల్పించాలని కోరారు. తండాల జనాభా ప్రాతిపదికన నేరుగా గ్రామ పంచాయతీలకే బడ్జెట్ నిధులు విడుదల చేయాలని, గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక బోర్డును నిర్మించాలని స్పష్టం చేశారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సర్పంచ్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని రూ. 30,000లకు పెంచాలని, విధుల్లో మరణించిన సర్పంచ్





కుటుంబానికి రూ. 50 లక్షల సామాజిక భద్రతా పరిహారం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన గ్రామాలు, తండాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతీ పంచాయతీలో డిజిటల్ లైబ్రరీ, ప్రైమరీ ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. గిరిజన పాఠశాలలను ప్రైవేట్ మాదిరిగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, జీవో నంబర్ 3 ని పునరుద్ధరించాలని, పోడు భూములకు హక్కు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర కేబినెట్‌లో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, తండాలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి, పారిశు ధ్య కార్మికుల వేతనాలను పెంచాలని పేర్కొన్నారు. ?విధుల నిర్వహణలో సర్పంచ్‌ల అధికారాలను అణచివేయాలని చూసే అధికారులు, స్థానిక నాయకుల నుండి రక్షణ కల్పించడానికి ఫోరం తరపున ఒక 'లీగల్ సెల్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది గిరిజన సర్పంచ్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడతామని పిలుపునిచ్చారు.

**– నూతన కార్యవర్గం ఎన్నిక.**

ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా భూక్యా సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొర్ర రాంసింగ్ నాయక్, ఉపాధ్యక్షులుగా మహేంద్ర నాయక్, లైలా పరమేష్ నాయక్, కార్యదర్శులుగా సంధ్య, కుమార నాయక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిరంజీవి, రాంజీ నాయక్, సునీత, బానోజీ సతీష్ కుమార్, సుధాకర్ నాయక్, కుర్ర రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- జిల్లా వ్యాప్తంగా శాంతి కమిటీ సమావేశాలు!**




**వికారాబాద్, ఆగస్టు 26 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** మిలాద్–ఉన్–నబీ పండుగ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు జారీ చేశారు. పండుగలు, ఊరేగింపులు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, అన్ని వర్గాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ శాంతి, సామరస్యాన్ని కాపాడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.?సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు మిలాద్–ఉన్–నబీ పండుగ, ఊరేగింపుల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీస్ అధికారులు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేశారు. ?వికారాబాద్, పరిగి, తాండూర్, మోమిన్‌పేట్, నవాబ్‌పేట్, కొటేపల్లి, కుల్కచర్ల, దోమ, ధారూర్, కొడంగల్, కరణ్‌కోట్, చెంగోముల్, బొంరాస్‌పేట్, పెద్దేముల్, దుద్యాల్, బంట్వారం తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో వివిధ వర్గాల పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పండుగ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మిలాద్–ఉన్–నబీ వేడుకలను ప్రశాంతమైన, సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ?ఊరేగింపులు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలను పోలీసుల సూచనలు, నిబంధనలు, నియమావళి మరియు నిర్దేశించిన సమయాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.

# ప్రజా సేవే లక్ష్యం -- అభివృద్ధే ధ్యేయం..

**- వార్డు ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత**

**- 14వ వార్డు కౌన్సిలర్ అనేం సరిత ఆంజనేయులు**



**పరిగి, ఆగస్టు 26 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** మౌలిక వసతుల కల్పన దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రజా సేవే పరమావధిగా, వార్డు సర్వాంగీణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని 14వ వార్డు కౌన్సిలర్ అనేం సరిత ఆంజనేయులు స్పష్టం చేశారు. ?వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు పరిధిలో గల బహార్ పేట్ పోచమ్మ టెంపుల్ నుండి ఎస్సీ కాలనీ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న చీకటి సమస్యను తొలగించేందుకు కొత్తగా విద్యుత్ లైన్ నిర్మాణ పనులను చేపట్టారు. కాలనీవాసులకు మెరుగైన వీధిదీపాల (స్ట్రీట్ లైట్స్) సదుపాయం కల్పించేందుకే ప్రాధాన్యతనిస్తూ ఈ కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ సరిత ఆంజనేయులు మాట్లాడుతూ... "వార్డు ప్రజల సంక్షేమం, భద్రతే మా మొదటి ప్రాధాన్యత. రాత్రి వేళల్లో ప్రయాణించే మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు పూర్తి చేయించాం. కాలనీలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వెలుతురుతో పాటు ప్రజా భద్రతను పటిష్టం చేయడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో వార్డులోని ప్రతీ సమస్యను పరిష్కరిస్తూ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. ?అలాగే, ఈ విద్యుత్ లైన్ ఏర్పాటుకు వేగంగా స్పందించి సహకరించిన పరిగి విద్యుత్ శాఖ ఏఈ, కి కౌన్సిలర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ?కాలనీవాసుల సుదీర్ఘకాల సమస్యను గుర్తించి, స్వయంగా చొరవ తీసుకుని కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించినందుకు గాను 14వ వార్డు ప్రజలు, స్థానిక కాలనీవాసులు కౌన్సిలర్ సరిత ఆంజనేయులుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనేం నర్సింలు, చిట్యాల శ్రీను, జగన్లతో పాటు పలువురు స్థానిక ముఖ్యాంశాల నాయకులు, కాలనీవాసులు, యువకులు విశేషంగా పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు పనిభారం తగ్గించాలి

**నాగర్‌కర్నూల్ టౌన్/ కొల్లా పూర్/ అచ్చంపేటటౌన్/ కల్వ కుర్తి, ఆగస్టు 25 ) :** టీఎస్ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాన్ని తగ్గించా లని, ఉద్యోగ భద్రత కల్పించా లని, ఉద్యోగ కార్మికులతో జరి గిన చర్చల్లో అంగీకరించిన అం శాలను వెంటనే అమలు చేయా లని కోరుతూజిల్లాలోని పలు డిపోలలో ఎస్డ బ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మం గళవారం ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. నాగర్‌కర్నూల్‌లో నాగ ర్‌కర్నూల్ డిపో గౌరవాధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, కొల్లాపూర్‌లో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో గౌరవాధ్య క్షుడు శివవర్మ, అచ్చంపేటలో జరిగిన ఒక్కరో జు దీక్షలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి వెంకటయ్య, కల్వకుర్తిలో సీఐటీయూ డిపో గౌర వాధ్యక్షుడు ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా సమ్మె చేసిన అనంతరం ప్రభుత్వం చొరవతో యాజ మాన్యం, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ప లు అంశాలపై అంగీకారం తెలిపిందని నాయ కులు అన్నారు. ఆ హామీల అమలులో జాప్యం జరుగుతోందని, వెంటనే అమలు చేయాలని, పెంచిన పనిభారం తగ్గించాలని, కార్మికులకు ఉ ద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి చింతలయ్య, నాయకులు నందీ శ్వర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, అర్జున్, వెంకట వర్ధనమ్మ, కొల్లాపూర్‌లో నాయకులు ఉషాకు మార్, బీఎస్ చారి, ఈయూ నాయకులు రామ య్య, డిపో నాయకులు జీఎంకృష్ణ, కేవీనాయు డు, సంఘీభావం తెలిపారు. సీహెచ్ వెంకటేష్, బాలస్వామి, తిరుపతయ్య, నర్సింహ, బాలస్వా మి, అంబయ్య, అచ్చంపేటలో టీఎంయూ రాష్ట్ర నాయకులు నాగయ్యగౌడ్, కమిటీ సభ్యులు అనంత రాములు, నారాయణ, శ్రీనివాసులు, కేబీగౌడ్, పర్వతాలు, వెంకటేశ్వర్లు, కల్వకుర్తిలో డిపో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రాజబాబు, నాగయ్య, కోశాధికారి పరిపూర్ణయ్య, సర్దార్‌సింగ్, శ్రీనివాసులు, బాలస్వామిలు కూర్చోగా ఎండీ నజీర్, ఈశ్వరమ్మ, బాలకిష్టమ్మ పాల్గొన్నారు.

# బిచ్చల్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలి

**-150 మందికి పైగా విద్యార్థుల నిరసన**
**-మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పణ**

దౌల్తాబాద్, ఆగస్టు 26 ( తెలంగాణ దైలి న్యూస్ ) :
వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం పరిధిలోని బిచ్చల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తీవ్రంగా ఉన్న ఉపాధ్యాయుల కొరతను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే సేవలందిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా బోధకులు లేకపోవడంతో రోజువారీ చదువులు సక్రమంగా సాగడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో బోధకుల కొరత కారణంగా ముఖ్యమైన పాఠ్యాంశాలను సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది. 150 మందికి పైగా విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను నియమిం చకపోవడం వల్ల తమ విద్యా భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.
ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతినిధులు మండల విద్యాధికారి కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చారు. బిచ్చల్ గ్రామంలో ఉన్న పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే ఈ పాఠశాలలను పరిశీలించాలని, అవసరమైన




సంఖ్యలో బోధకులను నియమించి విద్యాబోధన సజావుగా సాగేలా చూడాలని గ్రామస్తులు, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రకాశ్‌నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు బిజిలి కిషోర్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు



బాలానగర్ ఆగస్టు 26 మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ప్రకాశ్‌నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు బిజిలి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల కార్యక్రమానికి ప్రకాశ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజిలి కిషోర్ కుమార్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కిషోర్ కుమార్‌ను అభినందిస్తూ, ప్రజా సేవలో మరింత చురుకుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేష్, కొండ కిరణ్, కృష్ణ, శ్యామ్, గన్ని, కిషోర్ గౌడ్, రాజు గౌడ్, నర్సింగ్ రావు, నాగరాజ్ తదితరులు పాల్గొని బిజిలి కిషోర్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# విద్యార్థులతో పెట్టుకుంటే..కాంగ్రెస్ కు పుట్టగతులుండవు

**- పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు చేస్తే... అక్రమ కేసులా..**
**- కాంగ్రెస్ ప్రభుత్వ తీరున తీవ్రంగా ఖండించిన**
**- బిజెపి మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**

కొందుర్గు, ఆగస్టు 26 ( తెలంగాణ దైలి న్యూస్ ) :
పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉన్న జీఓ నంబర్ 97 ను ప్రభుత్వం పునఃపరిశీలించాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన నాయకులపై కేసులు నమోదు చేయడం పట్ల బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల శ్రేయస్సును కాపాడేందుకు నిరసనలలో పాల్గొన్న బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పలువురు విద్యార్థి నాయకులపై పోలీసు కేసులను బనాయించడాన్ని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజా స్వామిక వైఖరికి, నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు.



సమాజంలో ఎదురయ్యే సమస్యలు, విద్యా రంగంలోని లోపాలపై ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షాల మరియు ప్రజాసంఘాల కనీస బాధ్యత అని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై కేసులు నమోదు చేసి ఉద్యమాలను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. శాంతియుత ఆందోళనలపై సైతం కేసులు పెట్టే పరిస్థితి తలెత్తడం ఆందోళనకరమని అన్నారు.

**- విద్యా, నిరుద్యోగ సమస్యల విస్మరణ..**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పక్కనబెట్టిందని ఆయన ఆరోపి ంచారు. విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయకపోవడం, నిరుద్యోగ భృతిని అమలు చేయకపోవడం వల్ల నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- పోరాటాన్ని ఆపలేరు..**
అక్రమ కేసులకు భయపడి విద్యార్థుల మరియు ప్రజల తరఫున చేసే పోరాటాలను ఆపేది లేదని చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం, వారి భవిష్యత్తు పరిరక్షణ కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని వెల్లడించారు. ప్రజా సమస్యల సాధన కోసం నిలబడే ప్రతి కార్యకర్తకు, విద్యార్థి నాయకులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# నల్లగుంట లో కాంగ్రెస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నిక....**



వెంకటాపూర్ (రామప్ప ), ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25
మండలంలోని నల్లగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామకమిటి ని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామకమిటి నూతన అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నికయ్యారు. కాగా, ఉపాధ్యక్షుడిగా నారామల్ల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఇనుముల రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటి నూతన అధ్యక్షుడు సాద రమేష్ మాట్లాడారు నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీను, మండల నాయకులు, గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ మోరే లింగస్వామి, గ్రామ పెద్దలు మందల ప్రభు రెడ్డి, మునిగంటి తిరుపతి రెడ్డి, కాంతాల నరసింహ రెడ్డి, పిన్రెడ్డి రాజి రెడ్డి, మెరుగు మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 27న రాష్ట్రీయ ముస్లిం మోర్చా ఐదవ జాతీయ మహాసభ

**- జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన - పాత్లావత్ గట్యా నాయక్**



పరిగి, ఆగస్టు 26 ( తెలంగాణ దైలి న్యూస్ ) :
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబరు 27న నిర్వహించనున్న రాష్ట్రీయ ముస్లిం మోర్చా (ఆర్ఎమ్ఎమ్) ఐదవ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్యా నాయక్ పిలుపునిచ్చారు. జాతీయ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ..?ఈ దేశంలోని మూల వాసులైన ముస్లింలపై గోహత్య, సమూహ దాడులు, మతం పేరుతో జరుగుతున్న వేధింపులను అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా దేశ పౌరులందరికీ సమాన హక్కులు ఉన్నాయని, జనాభా నిష్పత్తికి అనుగుణంగా వాటా కల్పించాలని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతులకు కుల ప్రాతిపదికన జనాభా గణన చేపట్టి తగిన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం, రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ ఇంచార్జి చాంద్ మహమ్మద్ హాజరయ్యారు. జాతీయ అధ్యక్షుడు ఇంజనీర్ మక్షూద్ సహాబ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫైమోద్దీన్, బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్ రాం నాయక్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు హరి నాయక్, లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని కేటాయించాలి



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25
ములుగు జిల్లా కేంద్రంలో పాత్రికేయులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ కోసం భవనాన్ని కేటాయించాలని స్థానిక పాత్రికేయులు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లో మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడం తో అధికారులు, ప్రజా ప్రతినిధులు విలేకరుల సమావేశాలను నిర్వహించాలంటే చెట్లను ఆశ్రయించాల్సి వస్తున్నదని వివరించారు. గట్టమ్మ వద్ద నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభమైన అనంతరం అన్ని జిల్లా శాఖల కార్యాలయాలు నూతన భవనంలోకి మార్చడం తో గతంలో పౌర సంబంధాల శాఖ కు కేటాయించిన భవనాన్ని ప్రెస్ క్లబ్ కు ఇవ్వాలని వినతి పత్రంలో పాత్రికేయులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుర్రం శ్రీధర్, ఎండి షఫీ, జినుకల ప్రభాకర్, జాలిగం శ్రీను, ఎనగందుల కొమురయ్య, చల్లగురుగుల రాజు, ఆవుల వెంకన్న, కంచర్ల రాజు, పొన్నాల స్వామి, చల్లూరి మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా, వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

# సైబర్ టెర్రరిజం కేసు రామగుండంలో 'ఉగ్ర' లింకుల కలకలం

**పెద్దపల్లి జిల్లా :** రామగుండం పట్టణానికి చెందిన ఓ యువకుడి ఇంట్లో ఎన్ఐఏ సోదాలు చేపట్టి ంది. గుజరాత్‌కు చెందిన ఎన్ఐఏ బృంద ం రామగుండం అయోధ్యనగర్‌లో ఉండే డెంట ల్ డాక్టర్ ఆయుబ్‌ఖాన్ కుమారుడు ముజామి ల్‌ను తెల్లవారుజామున విచారణ చేసింది. ఉగ్రవాద సంస్థకు చెందిన పలు టెలిగ్రామ్ గ్రూప్‌లలో ముజామిల్ మెంబర్?గా ఉండటం తో వివిధ కోణాల్లో ప్రశ్నించి, వివరాలు సేకరించినట్లు సమాచారం.అయితే ఏఐ కోర్సు నేర్చుకోవడం కోసం ఆయా గ్రూపుల్లో చేరానని, ఏడాదిన్నర క్రితమే వాటి నుంచి బయటకు వచ్చినట్లు ముజామిల్ చెప్పినట్లు తెలిసింది. సెప్టెంబర్ 15న అహ్మదాబాద్‌లోని ఎన్ఐఏ ఆఫీస్‌లో విచారణకు హాజరుకావాలని ముజామి ల్‌కు ఎన్ఐఏ అధికారులు నోటీసులు ఇచ్చారు. ముజామిల్ ల్యాప్‌టాప్‌ను రామగుండం పోలీసులకు అప్పగించి సాంకేతిక అంశాలపై వివరాలు సేకరించారు. ఈ విషయంలో ఎన్ఐఏ అధికారులు, స్థానిక పోలీసులు అధికా రికంగా ఎలాంటి వివరాలను వెల్లడిం చలేదు.స్థానికంగా కలకలం : రామగుండంలో




జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు తనిఖీలు చేయడం కలకలం రేపింది. అయితే గతంలోనూ ఇలాంటి తనిఖీలు చేయగా, టెర్రరిస్టుల లింకులు బయటపడటంతో స్థానిక వాసులు మరోసారి తీవ్రంగా చర్చించుకుం టున్నారు.పలు ఉదంతాలివీ : అహ్మదాబాద్‌లో నమోదైన సైబర్ టెర్రరిజం కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా 5 చోట్ల ఎన్?ఐఏ సోదాల్లో భాగంగా ఈ తనిఖీలు జరిగినట్లు సమాచారం. టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కోర్సుల పేరుతో విదేశీ హ్యాండర్లు యువతను ఆకర్షించి, వారి ద్వారా సైబర్, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ సోదాలు జరిపింది. సుమారు 20 ఏళ్ల క్రితం రామగుండంలో ఓ యువకుడిని ఉగ్ర లింకులతో అదుపులోకి తీసుకున్న విషయం ఈ సమయంలో స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంపై ఎన్ఐఏ గత కొన్నేళ్లుగా పటిష్ఠమైన నిఘా ఉంచింది. 2023 ఆగస్టులో హుస్సేనిపు రా కాలనీలోని ఓ యువకుడి ఇంట్లో తెల్లవాం ుజామున 4 గంటలకే తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో ఇతనికి ఉన్న లింకులపై అధికారు లు ఆధారాలను సేకరించారు. నిందితుడు విదేశాల్లో ఉంటున్నప్పటికీ ఇంట్లో లభించిన డిజిటల్ పరికరాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను ఎన్?ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యువకులకు ఉన్న సంబంధాలపై ఆరా : జగిత్యాల పట్టణంలో 2023 సెప్టెంబరులో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నిజామాబాద్‌కు చెందిన పీఎఫ్ఐ సానుభూతిపరుడితో జగిత్యాల యువకులకు ఉన్న సంబంధాలపై ఎన్ఐఏ విస్తృతంగా ఆపరేషన్ చేపట్టింది. టీఆర్?నగర్, టవర్ సర్కిల్‌లోని పలు మెడికల్ దుకాణాలతో పాటు సుమారు 7 ప్రాంతాల్లో ఒకేసారి సోదా లు జరిగాయి. ఇదే రోజు కరీంనగర్‌లో ఆశ్ర యం పొందుతున్న జగిత్యాల వాసిని అధికా రులు అదుపులోకి కూడా తీసుకున్నారు.

# సీజనల్ పరిస్థితులు, నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లపై కలెక్టర్లతో సీఎస్ సమీక్ష



**హైదరాబాద్, ఆగస్టు 25:** రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్ట ర్లను ఆయన అడిగి తెలుసుకు న్నారు.సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని వారికి సీఎస్ సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంట నే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశు ద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారు లతో చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# యూరియా కోసం అష్టకష్టాలు

**సిద్దిపేట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఎరువుల యాప్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా స్టాక్ వివరాలు ఈ-య్ను?పలో అప్‌లోడ్ చేసిన 5 నుంచి 10 నిమిషాల్లోనే స్టాక్ అయిపోతోంది. వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చేయాలని అధికారులు అవగాహన కల్పించడంతో కొంతవరకు వరి సాగు తగ్గింది. అయినప్పటికీ సిద్దిపేట డివిజన్ పరిధిలో యూరియా డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. డిమాండ్‌కు తగినట్లుగా యూరియా సరఫరా చేయాలని అధికారులు నివేదికలు పంపినప్పటికీ, యాప్‌లోనే బుక్ చేసుకోవాలనే నిబంధన రైతులకు శాపంగా మారింది.సిద్దిపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గతేడాది వరి సాగు 86 వేల ఎకరాలు కాగా, ఈ వానకాలంలో 73 వేల ఎకరాలకు పడిపోయింది. ఆ స్థానంలో కంది, మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలు సాగయ్యాయి. ఈ వానకాలం సీజన్‌కు 12వేల మెట్రిక్ టన్నుల యూరియా డిమాండ్ ఉండగా, నేటి వరకు కేవలం 4,500 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయింది. మరోవైపు యాప్‌లో సర్వర్ డౌన్ కావడం, ఓటీపీలు సకాలంగా రాకపోవడం, స్టాక్ అయిపోయినా అదనంగా బుకింగ్ కావడంతో గందరగోళం నెలకొంటున్నది.



# రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు

**హైదరాబాద్, ఆగస్టు 25:** ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలుదేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్‌దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తు న్నారని వ్యాఖ్యకేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్యఇకపై రేవంత్ ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వెల్లడిఅమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని ఆరోపించారు.విదేశీ పర్యటనల్లో రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని అర్వింద్ విమర్శిం చారు. విదేశాల్లో దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడటం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపి ంచారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని, ఇకపై ఆయన ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుం దని వ్యాఖ్యానించారు. మరోవైపు రాష్ట్ర ంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లపై కూడా అర్వింద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపో వడంతో విద్యా సంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిం దని ఆరోపించారు. బకాయిలను క్లియర్ చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలను పట్టించుకో కుండా విదేశాల నుంచి కొత్త విద్యాసం స్థలను తీసుకొస్తామని చెప్పడం ఏంటని అర్వింద్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు.





# మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు.

**హైదరాబాద్, ఆగస్టు 25:** మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో కీలక పరిణా మం చోటుచేసుకుంది. ఈ కేసులో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అలసత్వం వహించడంతో పాటు.. కేసు నమోదైన తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకునే విషయంలోనూ నిర్లక్ష్యంగా వహించా రనే ఆరోపణలపై పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే సీఐ ముత్తు యాదవ్ కేవలం 3 వారాల క్రితమే జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ నేపథ్యంలోనే బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇలా సస్పెన్షన్‌కు గురికావడం పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.జూబ్లీహిల్స్‌లోని సుమంత్ ఆఫీసుకు గత నెల 30వ తేదీన చెంగిచెర్లకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గొంగిడి హరికృష్ణను డబ్బు వ్యవహారంపై మాట్లాడేందుకు పిలిపించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ సుమంత్‌తో పాటు అతని అనుచరులు ప్రశాంత్, అరుణ్ కుమార్‌రెడ్డి, కార్తీక్, మహేందర్‌రెడ్డి, రాము సహా పలువురు వ్యక్తులు హరికృష్ణపై ఇనుప రాడ్‌తో దాడి చేసినట్లు ఫిర్యాదు నమోదైంది.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హరికృష్ణ.. చెంగిచెర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత ఆ కేసును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో సుమంత్ తన ఫోన్లు స్విచ్చాఫ్ చేసి పరారైనట్లు పోలీసు లు చెబు తున్నారు. ప్రస్తుతం ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.పోలీస్ స్టేషన్లకి జేసీ స్టేషన్ అని పేరు పెట్టండి: కేతిరెడ్డి పెద్దారెడ్డు మంత్‌ను పట్టుకునేందుకు జూబ్లీహిల్స్ పోలీసు లు ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా మరో బృందంతో గాలింపు చేపట్టినట్లు తెలు స్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేశారు. సుమంత్ డ్రైవర్ నవీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సుమంత్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుడి అరెస్టు విషయంలో జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్ వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సమీక్షించిన తర్వాత సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# మైనారిటీ వర్గాల కోసం తాజుద్దీన్ చేసిన సేవలు మరువలేనివి



**హైదరాబాద్, ఆగస్టు 25:** బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం నగరంలో తాజుద్దీన్ పార్థివదేహాన్ని పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తాజుద్దీన్‌తో తనకున్న అనుబంధాన్ని, పార్టీకి, మైనా రిటీ వర్గాల కోసం ఆయన అందించిన సేవలను పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేసుకున్నారు. తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనారిటీ వర్గాలకు తీరని లోటని, ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేరని అన్నారు. తాజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషా దాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

# నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

**నిజామాబాద్, ఆగస్టు 25 :** నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రజా ఉద్య మంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొ న్నారు. నిజామాబాద్ జిల్లాలో (మంగళవారం) నషా ముక్త్ భారత్ అభియాన్‌పై విద్యార్థుల తో ముఖాముఖి నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పోలీసు కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నషా ముక్త్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.



# ప్రతి మొక్కను సంరక్షించాలి.

**హైదరాబాద్, ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క (ఎవశ్రీఖఅస్త్రుఖఖ వీఱఅఱర్వతీ ూవవ్ష్ణుఎఝ) సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చీవీమీా హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశించారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.



# విశాఖ జూలో 128 కొత్త జీవాల జననం.. పవన్ కళ్యాణ్ హర్షం






**అమరావతి, ఆగస్టు 25:** విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌లో 12 రకాల జంతువులు, పక్షులు 128 కొత్త జీవాలకు జన్మనివ్వడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి కొత్త జీవం మనలో కొత్త ఆశలు నింపుతుందని, ఒక జాతిని కాపాడటం అంటే ప్రకృతి సంపదను కాపాడుకోవటమే అని చెప్పుకొచ్చారు.'ప్రకృతి ఒడిలో కొత్త జీవం.. పరిరక్షణకు కొత్త బలం. విశాఖ ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌లో 12 రకాల జంతువులు, పక్షులు 128 కొత్త జీవాలకు జన్మనివ్వడం సంతోషకరమైన విషయం. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శాస్త్రీయ సంరక్షణ, పునరుత్పత్తి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇది రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణ చర్యలకు మరింత బలం చేకూరుస్తోంది. కృత్రిమ ఇంక్యుబేషన్ ద్వారా 10 ఎర్ర అడవి కోడి పిల్లలు, ఒక బ్లూ-గోల్డ్ మకావ్ పిల్లను విజయవంతంగా పొదిగించడం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ఈ పునరుత్పత్తి ప్రక్రియలో భాగస్వాములైన అటవీ శాఖ అధికారులు, జూలాజికల్ పార్క్ సిబ్బంది, వెటర్నరీ బృందానికి హృదయపూర్వక అభినందనలు. ప్రతి కొత్త జీవం మనలో కొత్త ఆశలు నింపుతుంది. ఒక జాతిని కాపాడటం అంటే మన ప్రకృతి సంపదను కాపాడుకోవటమే. విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.

# డిప్యూటీ స్పీకర్ రఘురామపై ఫిర్యాదు - కేసు నమోదులో నిబంధనలు పాటించాలన్న హైకోర్టు



**అమరావతి, ఆగస్టు 25:** శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు నుంచి తన ప్రాణానికి ముప్పు ఉందని, 2 ప్లస్ 2 పోలీసు భద్రత కల్పించేలా ఆదేశం చాలని కోరుతూ పారిశ్రామికవేత్త అగతా ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మన్/ డైరెక్టర్ మాదల శ్రీనివాసు వేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. శ్రీనివాసు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసే విషయ ంలో చట్ట నిబంధనలు పాటించాలని సూచి ంచింది. కాగ్నిజిబుల్ నేరానికి పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే కేసు నమోదు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిం ది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. రఘురామకృష్ణరాజు పంపినట్లుగా చెబుతున్న కొంతమంది వ్యక్తులు గుంటూర లోని తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారని మాదల శ్రీనివాసు పిటిషన్?లో తెలిపారు. అంతేకాక తనను కిడ్నాప్ చేసేందుకు యత్నించారని చెప్పారు. ఈ ఘటనపై ఈ ఏడాది జులై 31న ఫిర్యాదు చేసినప్పటికీ గుంటూరులోని పట్టాభిపురం పోలీసులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు, ఆయన కుటుంబ సభ్యుల ఆధీనంలో తమిళనాడులో ఉన్న 189 మెగావాట్ల ఇండ్-భారత్ పవర్ జెన్‌కామ్ లిమిటెడ్ సంస్థ ఆర్థిక సంక్షోభంలో ఉండగా నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో దివాలా ప్రక్రియ ఎదుర్కొందని వివరించారు. వేలం ప్రక్రియలో తాను ఛైర్మన్‌గా ఉన్న అగతా ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ రూ.101.42 కోట్లకు దక్కించుకుందని వివరించారు.: దివాలా నిబంధనల ప్రకారం లభించిన డీడ్ ద్వారా ఇండ్-భారత్ పవర్ జెన్‌కామ్ పూర్వ యజమానుల నుంచి సొమ్ము వసూలు చేసుకునేందుకు చట్టపరంగా తనకు హక్కులు లభించాయని మాదల శ్రీనివాస్ తెలిపారు. కంపెనీకి చెందిన ఫైళ్లు అప్పగించాలని, ఎన్‌సీఎల్‌టీ వద్ద పెండింగ్‌లో ఉన్న రికవరీ అప్పీళ్లను వెనక్కి తీసుకోవాలని తన అనుచరులతో బెదిరిస్తున్నారని శ్రీనివాసు పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. ఈడీ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చేతికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిమాండ్ రిపోర్ట్ చిక్కింది. ఈ రిపోర్టులో మాజీ మంత్రి ఏ విధంగా అక్రమాలకు పాల్పడ్డారనే విషయాలను ఈడీ స్పష్టంగా వెల్లడించింది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని మాజీ మంత్రి అక్రమాలకు పాల్పడ్డారని రిమాండ్ రిపోర్టులో ఈడీ ఆరోపించింది. లిక్కర్ రవాణా వ్యవహారంలో కారుమూరి ఖాతాలోకి రూ.11.95 కోట్లు వెళ్లినట్టు గుర్తించామని పేర్కొంది. మొత్తం రూ.18.09 కోట్ల మనీలాండరింగ్ జరిగినట్టు వెల్లడించింది. అక్రమ మార్గాల్లో వచ్చిన డబ్బుతో కారుమూరి అప్పులు తీర్చడంతో పాటు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్టు పేర్కొంది. పుట్టినరోజు వేడుకలు నిర్వహించేందుకు, ఖరీదైన వాచీలు కొనుగోలు చేసేందుకు, విమాన ఛార్జీలు చెల్లించేందుకూ ఖాతాలోని నగదును కారుమూరి ఉపయోగించినట్టు ఈడీ తెలిపింది. మరో నిందితుడు రాజ్ కసిరెడ్డికి మాజీ మంత్రి నెలకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు చెల్లించినట్టు ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపింది.



లిక్కర్ రవాణా కేసులో కారుమూరికి మొత్తం 10 నోటీసులు ఇచ్చామని.. అయితే దర్యాప్తును అడ్డుకునేందుకు విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరిగారని ఆరోపించింది. మద్యం రవాణాలో సబ్‌కాంట్రాక్టులు ఇప్పించినందుకు వచ్చే లాభాల్లో 50 శాతం వాటాను కారుమూరి నాగేశ్వరరావు వసూలు చేసినట్టు ఆరోపించింది. ఈ వ్యవహారంలో కొల్లగొట్టిన డబ్బును కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ పేర్కొంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ పేరిట కారుమూరి సబ్‌కాంట్రాక్ట్ పొందినట్టు ఈడీ తెలిపింది. ఆ కాంట్రాక్ట్ ద్వారా వచ్చిన ఆదాయంలో 85 శాతం కారుమూరి కుటుంబానికి, 15 శాతం సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌కు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి సందీప్ ద్వారా ఈ చెల్లింపులు జరిగినట్టు గుర్తించినట్టు తెలిపింది. లిక్కర్ రవాణా వ్యవహారంలో అక్రమంగా వచ్చిన నిధుల మళ్లింపు, సబ్‌కాంట్రాక్టుల ద్వారా జరిగిన లావాదేవీలు, కుటుంబ సభ్యుల ఖాతాలకు నిధుల బదిలీ వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ చెప్పుకొచ్చింది.

# క్రిమినల్ రాజకీయ పార్టీ పెడితే ఎలా ఉంటుందో ఏపీలో చూస్తున్నాం

**అమరావతి, ఆగస్టు 25:**



సమాజంలో క్రిమినల్ అంటే భయపడ తామని, క్రిమినల్ చేసే పనులు సమాజానికి హానికరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అటువంటి క్రిమినల్.. రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాలు చేస్తే ఎలా ఉంటుందనేది ఏపీలో చూస్తున్నామని తెలిపారు. క్రిమినల్ చేసిన తప్పులు వేరేవారిపై పెట్టి వారు బాధితులుగా మారే విధంగా చేస్తారని మండిపడ్డారు. 2004లో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ ఎంతమందిని జైలుకు పంపించారో అందరికీ తెలుసన్నారు. 2019లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రకృతి వనరులను దోచుకున్నారని ఆరోపించారు. బలహీన వర్గాలను అడ్డం పెట్టుకుని మెడ మీద కత్తి పెట్టి మరీ వేధింపులకు గురిచేశారని మంత్రి విమర్శించారు. గొడ్డలిపార్టీ అధినేత ఆర్థికంగా బలపడ్డారని.. బలహీన వర్గాలను బాధితులను చేశారని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు ఏం చేశారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని ఈడీ.. కారుమూరి నాగేశ్వరరావును అరెస్ట్ చేసిందన్నారు. 'జోగి రమేష్ నీ కుటుంబ వ్యవహారంతో చంద్రబాబు, లోకేశ్‌కు ఏంటి సంబంధం? మీ లాంటి నీచ చరిత్ర చంద్రబాబుకు, లోకేశ్‌కు లేదు. ముందు తెలుసుకోండి' అంటూ వ్యాఖ్యానించారు. 2014 నుంచి 2019 వరకు బీసీలకు స్వర్ణయుగమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో దారం.



**తిరుమల:** శ్రీవారి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం సరికాదని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్పష్టం చేసింది. లడ్డూ ప్రసాదంలో దారం కనిపించిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా నిర్ధారణ లేని వీడియోలను ప్రచారం చేయవద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది. టీటీడీ ప్రతిరోజూ శ్రీ వైష్ణవ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అత్యంత పవిత్రతతో, పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ భారీ స్థాయిలో తయారు చేసి భక్తులకు అందిస్తోందని తెలిపింది. లడ్డూ తయారీకి వినియోగించే ముడి పదార్థాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ సార్టింగ్ మిషన్ ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో తనిఖీ చేస్తున్నట్లు పేర్కొంది. ముడి పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలోనూ టీటీడీ కఠినమైన ప్రమాణాలను పాటిస్తోందని వెల్లడించింది. ఈ విధానంలో లడ్డూ తయారీలో వేరే పదార్థాలు కలిసేందుకు అవకాశమే ఉండదని టీటీడీ స్పష్టం చేసింది. భక్తులకు అందించే ప్రతి ప్రసాదం నాణ్యతగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపింది. కొందరు వ్యక్తులు టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశంతో స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై భక్తుల్లో అపోహలు కలిగించేలా నిర్ధారణ లేని వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం సరికాదని టీటీడీ పేర్కొంది. శ్రీవారి ప్రసాదం విషయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేసింది. శ్రీవారి ప్రసాదాల పవిత్రత, నాణ్యత, పరిశుభ్రతలను కాపాడటానికి టీటీడీ ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేసింది.

# అమరావతిలో ప్రపంచంలోనే ఎత్తైన ఫెర్రిస్ వీల్

**అమరావతి:** రాజధాని అమరావతిలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 'ఫెర్రిస్ వీల్'ను నిర్మించనున్నా రు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు దీనికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దీని నిర్మాణ బాధ్యతలు పర్యవే క్షిస్తున్న అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) తాజాగా మళ్లీ టెండ ర్లను ఆహ్వానించింది. పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ కట్టడాన్ని అద్భుతంగా తీర్చిదిద్దనున్నారు. లండన్ ఐ స్ఫూర్తితో : రాజధానిలోని కృష్ణా నది ఒడ్డున ఈ భారీ ఫెర్రిస్ వీల్‌ను నిర్మించనున్నారు. బ్రిటన్ రాజధా ని లండన్‌లో థేమ్స్ నది తీరాన ఉన్న 'లండన్ ఐ' స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. అందుకే దీనికి 'అమరావతి ఐ' అని నామకరణం చేశారు. లండన్ ఐ ఎత్తు 120 మీటర్లు. అయితే మన అమరావతి ఐ ఎత్తును మొదట 139 మీటర్లుగా ప్రతిపాదించారు. భవిష్యత్తులో ఇది రాజధాని నగరానికే ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వాణిజ్య స్థలం పెంపు : ఫెర్రిస్ వీల్ నిర్మాణం కోసం గతంలోనే ఏజీఐసీఎల్ టెండర్లు పిలిచింది. వీల్ కోసం 5 ఎకరాలు, కమర్షియల్ (వాణిజ్య) అవసరాలకు ఒక ఎకరం ఇస్తామని ప్రకటించింది. కానీ ఆ టెండర్లకు స్పందన రాలేదు. అమరావతి ఇంకా



నిర్మాణ దశలోనే ఉంది. ఈ క్రమంలో వాణిజ్య అవసరాలకు కేవలం ఒక ఎకరం ఇస్తే, ప్రాజెక్టు లాభదాయకంగా ఉండదని ప్రీ బిడ్ మీటింగ్‌లో నిర్మాణ సంస్థలు తెలిపాయి. వాణిజ్య స్థలాన్ని మరింత పెంచాలని కోరాయి. వారి వినతుల నేపథ్యంలో నిబంధనలు సవరించి ఏజీఐసీఎల్ తాజాగా మళ్లీ టెండర్లు పిలిచింది. ప్రపంచ రికార్డును బద్దలు కొట్టేలా : ప్రస్తుతం దుబాయ్‌లోని 'ఎయిన్ దుబాయ్' ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఫెర్రిస్ వీల్. దీని ఎత్తు 250 మీటర్లు. అందులో 48 కాప్స్యూల్స్ ఉంటాయి. ఒకేసారి 1,750 మంది అందులో కూర్చోవచ్చు. ఆ తర్వాత అమెరికాలోని లాస్ వెగాస్‌లోని హై రోలర్ (167.6 మీటర్లు), సింగపూర్ ఫ్లయర్ (165 మీటర్లు) ఉన్నాయి. అయితే, అమరావతి ఐని ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని సీఎం చంద్రబాబు సూచించారు. అందుకే 250 మీటర్ల కంటే ఎత్తుగా నిర్మించేందుకు ఎవరైనా ముందుకొస్తే అవకాశం ఇచ్చేలా తాజా టెండర్లు రూపొందించారు. ఎత్తును బట్టి స్థలాల కేటాయింపు : తాజా టెండర్ల ప్రకారం, ఎత్తును బట్టి మూడు క్యాటగిరీలుగా ప్రాజెక్టును విభజించారు. వీల్ నిర్మాణానికి గ్రీన్ జోన్‌లో 5 ఎకరాలు ఉమ్మడిగా కేటాయిస్తారు. 128-175 మీటర్ల ఎత్తు ఉంటే వాణిజ్య అవసరాలకు ఒక ఎకరం ఇస్తారు. 175-200 మీటర్ల ఎత్తు ఉంటే కమర్షియల్ స్థలాన్ని 3 ఎకరాలకు పెంచుతారు. 200-250 మీటర్లకు 4 ఎకరాలు కేటాయిస్తారు. ఒకవేళ 250 మీటర్ల కంటే ఎత్తు నిర్మిస్తే 5 వతి ఐని ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా ఎకరాల కమర్షియల్ స్థలం ఇస్తారు. కానీ, ఫెర్రిస్ వీల్ కనీస ఎత్తు 139 మీటర్లు, వ్యాసం 128 మీటర్ల కంటే తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తక్కువ కోట్ చేస్తే బిడ్‌ను తిరస్కరిస్తారు. నిర్మాణ గడువులు ఇలా : వీల్ వ్యాసాన్ని బట్టి నిర్మాణ గడువును కూడా అధికారులు నిర్ణయించారు. 128 మీటర్ల వ్యాసం ఉంటే 12 నెలలు, 128 నుంచి 175 మీటర్లకు 15 నెలలు గడువు ఇచ్చారు. 175-200 మీటర్లకు 18 నెలలు, 200 మీటర్లు దాటితే రెండేళ్ల (24 నెలలు) గడువు ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు బిడ్ల దాఖలు గడువు ఈ నెల 27వ తేదీతో ముగుస్తుంది. మొదట ప్రతిపాదించిన 139 మీటర్ల వీల్‌లో 28 ఏసీ కాప్స్యూల్స్ ఉంటాయి. ఒక్కో దానిలో 20 మంది చొప్పున ప్రయాణించే వీలుంటుంది.

# డిసెంబర్ చివరి నాటికి క్వాంటం బిల్డింగ్ పనులు పూర్తి

**అమరావతి:** మంత్రి నారాయణ రాజధాని అమరావతిలో పర్యటించారు. ఈ క్రమంలో ఆయన రాజధాని అమరావతిలో జరుగుతున్న క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. జనవరిలో రాజధానిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతి నాలెడ్జ్ హబ్‌గా తయారు అవుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ చివరి నాటికి క్వాంటం బిల్డింగ్ సిద్ధమవుతుందన్నారు. హైదరాబాద్‌లో టీ హబ్‌లా అమరావతిలో క్వాంటం ఉండబోతుందని వెల్లడించారు. చంద్రబాబు దూరదృష్టి వల్లే ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఐటీ రంగంలో దూసుకువెళ్తున్నారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. పనులు వేగంగా సాగుతున్నాయి. నిర్దేశించిన సమయానికే లక్ష్యాన్ని చేరుకుంటాం. అలాగే హైదరాబాద్ సైబర్ టవర్స్ తరహాలో క్వాంటం కంప్యూటింగ్ భవనం పక్కనే నిర్మిస్తున్న మరో



రెండు భవనాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నా యి.' -నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిమరో రెండు టవర్లు: కొన్ని ప్రత్యే కతలతో క్వాంటం వ్యాలీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపా రు. డిసెంబర్? చివరి నాటికి ఈ భవన నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశం చినట్లు వివరించారు. ఈ క్రమంలో పనులన్నీ వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. చాలా వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, ప్లంబర్ వర్క్స్ ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. దేశంలోనే నంబర్ వన్‌గా ఏపీ: క్వాటం భవనా ల పక్కనే 37 లక్షల చదరపు అడుగుల స్థలంలో మరో 2 బిల్డింగ్స్?కి టెండర్లు కూడా పిలిచినట్లు తెలిపారు. ఇవి ఒక్కొక్కటి 48 అంతస్తులతో, 202 మీ పొడవుతో నిర్మించనున్నట్లు తెలిపారు. మరో 2, 3 నెలల్లో ఈ పనులు కూడా పూర్తవుతాయని మంత్రి నారాయణ వెల్లడించారు. హైదరాబాద్ లోని నిర్మాణాల వలే ఇవి ఉండనున్నాయన్నారు. ఈ ప్రత్యేకమైన నిర్మాణాలతో దేశంలోనే నంబర్ వన్‌గా ఆంధ్రప్రదేశ్ నిలవనుందని మంత్రి నారాయణ అన్నారు. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతిలో ప్రపంచంలో నే అత్యంత ఎత్తైన 'ఫెర్రిస్ వీల్'ను నిర్మించను న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు దీనికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దీని నిర్మాణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) తాజాగా మళ్లీ టెండర్లను ఆహ్వానించింది.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగితే విజయం వైసీపీదే



**అమరావతి:** స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభు త్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తంచేశారు. పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు కేవలం గెలుపోట ములకు సంబంధించినవి మాత్రమే కావని. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమి స్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబసభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని.. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.



## లెక్కల మాస్టర్ లవ్ స్టోరీ మామూలుగా లేదుగా.

సినిమాకు నిర్మాత డబ్బులు పెడతారు. నటులు అద్భుతంగా నటిస్తారు. సంగీత దర్శకులు మధురమైన ట్యూన్‌లు కంపోజ్ చేస్తారు. మరి దర్శకుడు చేసేది ఏమిటి.? ఇదే ప్రశ్న ఒక అందమైన ప్రేమకథకు నాంది పలికింది. ఆ ప్రేమకథ నాలుగేళ్ల నిరీక్షణ, పోరాటం తర్వాత పెళ్లి పీటలెక్కి, ఒక ఆనందకరమైన కుటుంబంగా మారింది. ఈ ప్రేమజంట మరెవరో కాదు, టాలీవుడ్ బ్లాక్‌బస్టర్ దర్శకుడు, మన లెక్కల మాస్టర్ సుకుమార్, ఆయన ప్రియమైన భార్య తబిత హంసిని. సుకుమార్ అంటేనే పర్ఫెక్షన్. పుష్ప, ఆర్య, జగడం, 100 పర్సెంట్ లవ్, వన్ నేనొక్కడినే, నాన్నకు ప్రేమతో, రంగస్థలం వంటి ఆయన సినిమాలను చూస్తే, కథను ఎంత బలంగా చెబుతారో, అంతే అందంగా హీరో, హీరోయిన్ల మధ్య బలమైన ప్రేమ బంధాన్ని కూడా చూపిస్తారు. ఆర్యలో ట్రైయాంగిల్ ప్రేమకథను, నాన్నకు ప్రేమతోలో విచిత్రమైన ప్రేమకథను, రంగస్థలంలో ప్యూర్ ఇన్నోసెంట్ లవ్‌ను, పుష్పలో కసితో కూడిన ప్రేమను చూపించి, ప్రేమకథల విషయంలో తనకి తానే పోటీ అని నిరూపించుకున్నారు. సుకుమార్ ఇంత అందంగా ప్రేమకథలు తీయడానికి కారణం ఆయన జీవితంలో అంతకంటే అందమైన ప్రేమకథ ఉండటమే అయ్యుండొచ్చు.సుకుమార్, తబిత హంసినిల ప్రణయగాథ హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఉన్న సుదర్శన్ థియేటర్‌లో మొదలైంది. ఆర్య సినిమా స్క్రీనింగ్ సమయంలో సుకుమార్ మొదటిసారి తబితను చూశారు. అక్కడి నుంచే వారిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. సుకుమార్ ధైర్యం చేసి తన ఫోన్ నెంబర్ ఇచ్చి, తరచుగా ఆమెతో మాట్లాడేవారు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉంది. వారు ప్రేమ గురించి కాదు, సినిమా డైరెక్షన్ గురించి మాట్లాడుకునేవారు. "సినిమా ప్రొడ్యూసర్ డబ్బులు పెడతారు, నటులు నటిస్తారు, మ్యూజిక్ డైరెక్టర్ ట్యూన్స్ కంపోజ్ చేస్తారు, మరి డైరెక్టర్ ఏం చేస్తారు?" అని తబిత తరచుగా సుకుమార్‌ను అడిగేవారట. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికే సుకుమార్ ఆమెకు తన నెంబర్ ఇచ్చి, ఫోన్‌లు చేసి రకరకాల సమాధానాలు చెప్పి ఆమెను ఒప్పించడానికి ప్రయత్నించేవారట. కానీ తబిత మాత్రం అంత సులువుగా ఒప్పుకునే వారు కాదట. ఈ జర్నీలోనే సుకుమార్ తబిత ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.మహేష్ బాబుకు అమ్మగా నటించాలని ఉంది.. ఆ ఛాన్స్ ఎప్పుడొస్తుందో.!సుకుమార్ తన ప్రేమను వ్యక్తపరచగా, తబిత కూడా అంగీకరించారట. అయితే, తెలుగు సినిమాల్లో చూపించే టిపికల్ తల్లిదండ్రుల మాదిరిగానే, తబిత తల్లిదండ్రులు కూడా ఈ పెళ్ళికి అంగీకరించలేదు. సినిమా బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వ్యక్తికి తమ కూతురిని ఇవ్వలేమని తేల్చి చెప్పారట. తల్లిదండ్రులను ఒప్పించడానికి సుకుమార్, తబిత దాదాపు నాలుగేళ్లపాటు కష్టపడి పోరాడారు. ఈ మధ్యలో తబితను సుకుమార్‌కు దూరంగా


## 'ఇరుముడి'లో రవితేజను మించి ఆమె గురించే చర్చ

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుండటమే కాకుండా.. సినిమాలోని కొన్ని పాత్రలు కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ధనలక్ష్మి టీచర్ పాత్ర సినిమా చూసిన తర్వాత కూడా ఆడియన్స్‌ను వెంటాడుతోంది. తెరపై తొలిసారి కనిపించినప్పుడే తన లుక్, చూపులు, నటనతో భయపెట్టిన ఈ పాత్రను చూసి చాలామంది ఆమె కొత్త నటి అనుకున్నారు. కానీ ధనలక్ష్మిగా కనిపించింది మాత్రం ఇప్పటికే సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న స్వాసిక విజయ్. స్వాసిక విజయ్ కెరీర్ ఇప్పుడే మొదలైంది కాదు. 2009లో తమిళ చిత్రం 'వైగై' తో హీరోయిన్‌గా సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, మలయాళ భాషల్లో వరుసగా సినిమాలు చేసింది. హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా.. కథలో ప్రాధాన్యం ఉన్న క్యారెక్టర్స్‌కు కూడా ఆమె ప్రాధాన్యత ఇచ్చింది.

సినిమాలతో పాటు టెలివిజన్‌లోనూ పనిచేసిన స్వాసికకు కేరళలో మంచి గుర్తింపు ఉంది. 'వసంతి' చిత్రంలో ఆమె చేసిన పాత్రకు కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ క్యారెక్టర్ నటిగా పురస్కారం కూడా లభించింది. స్వాసిక పేరు ఇటీవల తమిళ ప్రేక్షకుల్లో ఎక్కువగా వినిపించడానికి కారణం 'లబ్బర్ పందు'. పెద్దగా అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో యశోద పాత్రలో స్వాసిక ఆకట్టుకుంది.హీరోకు జోడీగా పాటల్లో కనిపించే సాధారణ హీరోయిన్ పాత్ర కాకుండా.. కథలో కీలకంగా ఉండే పాత్రను ఆమె పోషించింది. తన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అప్పటివరకు ప్రధానంగా మలయాళ ప్రేక్షకులకు పరిచయమైన స్వాసికను 'లబ్బర్ పందు' తమిళ ఆడియన్స్‌కు కూడా దగ్గర చేసింది.

ఇప్పుడు 'ఇరుముడి'తో స్వాసికకు తెలుగులోనూ మంచి గుర్తింపు వచ్చింది. సినిమాలో ధనలక్ష్మి టీచర్‌గా ఆమె ఎంట్రీనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఆమె చూపులు, బాడీ లాంగ్వేజ్, నటనతో ఒక్కసారిగా సీన్ మొత్తం మూడ్‌ను మార్చేసింది. ఆమెను చూసిన ప్రతిసారీ ఏదో జరగబోతుందనే భయాన్ని కలిగించేలా దర్శకుడు శివ నిర్వాణ ఈ పాత్రను డిజైన్ చేశారు. ఒక దశలో ధనలక్ష్మి టీచరే సినిమాలో ప్రధాన విలన్ అనుకునేంతగా స్వాసిక తన నటనతో మెప్పించింది.సినిమా పూర్తయిన తర్వాత చాలామంది రవితేజ కథతో పాటు "ధనలక్ష్మి టీచర్‌గా నటించింది ఎవరు?" అంటూ సోషల్ మీడియాలో సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. దీంతో స్వాసిక పేరు తెలుగులో ఒక్కసారిగా వైరల్ అవుతోంది. 2024లో నటుడు ప్రేమ్ జాకబ్‌ను వివాహం చేసుకున్న స్వాసిక.. పెళ్లి తర్వాత కూడా సినిమాలకు గ్యాప్ ఇవ్వలేదు. హీరోయిన్‌గానే నటించాలనే పరిమితులు పెట్టుకోకుండా తనకు నచ్చిన, కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతుంది.





## జాతీయ జెండా కలర్లతో డ్రెస్..

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో మిస్ యూనివర్స్ 2026 అందాల పోటీలు అట్టహాసంగా జరిగాయి. చివరకు ఎంతో మంది అందగత్తెలను వెనక్కి నెట్టి కేరళకు చెందిన కేజియా లిజ్ మెజో మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటాన్ని గెలుచుకుంది. ఆమె ఇప్పుడు 75వ మిస్ యూనివర్స్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనుంది. కాగా ఈ అందాల పోటీల న్యాయనిర్ణేతల బృందంలో మాజీ మిస్ యూనివర్స్ సుష్మిత సేన్, ఊర్వశి రౌతేలా, సెలీనా జైట్లీ ఉన్నారు. ఈ పోటీల సందర్భంగా బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె త్రివర్ణ పతాక రంగుల స్ఫూర్తితో రూపొందించిన ఆఫ్-షోల్డర్ గౌనును ధరించింది. నారింజ, తెలుపు, ఆకుపచ్చ రంగులలో ఉన్న ఈ గౌను మధ్యలో అశోక చక్రం ప్రతిరూపం ఉంది. అయితే, ఆమె వేసుకున్న ఈ దుస్తులు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగాఊర్వశి ధరించిన దుస్తులు జాతీయ జెండా నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని కొందరు యూజర్లు నెటిజన్లు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నారు. త్రివర్ణ పతాకాన్ని దుస్తులుగా ఉపయోగించడంపై చట్టపరంగా ఆంక్షలు ఉన్నాయని కూడా కొందరు కామెంట్స్ పెట్టారు. మరికొందరు ఇది త్రివర్ణ పతాకాన్ని అవమానించడమేనని అంటున్నాను.ఎదుర్కొంటోంది ఊర్వశి రౌతెలా. 1971 నాటి జాతీయ జెండా గౌరవానికి అవమానాల నివారణ చట్టం' ప్రకారం జాతీయ పతాకాన్ని అగౌరవపరచడం శిక్షార్హం. ఈ చట్టం ప్రకారం త్రివర్ణ పతాకాన్ని వస్త్రంగా, దుస్తులుగా లేదా యూనిఫాంగా ఉపయోగించడాన్ని, అలాగే కొన్ని వస్తువులపై దాని ప్రతిరూపాన్ని ఉపయోగించడాన్ని నిషేధిస్తుంది. ఉద్దేశపూర్వకంగా జాతీయ పతాకాన్ని అగౌరవపరిస్తే, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధిస్తారు. మరి ఇప్పుడుఊర్వశి రౌతేలా కూడా ఈ చట్టాన్ని ఉల్లంఘించిందా? జాతీయ జెండాను అగౌరవపరిచిందా?అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## ఓటీటీలోకి 'కొరియన్ కనకరాజు'!



గత కొన్నేళ్లుగా వరుస ఫ్లాపులతో సతమతమవుతోన్న వరుణ్ తేజ్ కు కొరియన్ కనకరాజు రూపంలో బిగ్ రిలీఫ్ దొరికింది. ఆగస్టు 07న విడుదలైన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ సూపర్ హిట్ గా నిలిచింది. అంచనాలకు మించి వసూళ్లు సాధించి వరుణ్ తేజ్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచింది. ఇప్పటివరకు ఈ సినిమాకు రూ. 60 కోట్ల మేర కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. థియేటర్లలో రిలీజై మూడు వారాలు గడిచినా కొరియన్ కనకరాజు సినిమాకు మంచి కలెక్షన్లు వస్తున్నాయి. మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ సినిమాలో రితికా నాయర్ హీరోయిన్ గా నటించింది. అలాగే కమెడియన్ సత్య ఈ మూవీ సక్సెస్ లో కీ రోల్ పోషించింది. థియేటర్లలో ఆడియెన్స్ కు మంచి థ్రిల్లింగ్ ఎక్స్ పీరియెన్స్ ఇచ్చిన కొరియన్ కనకరాజు ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తున్నాడు. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఇందుకు గానూ సుమారు రూ. 26 కోట్ల డీల్ జరిగినట్లు తెలుస్తోంది. థియేటర్లలో రిలీజైన నాలుగు లేదా ఐదు వారాల తర్వాత ఈ సినిమాను ఓటీటీలోకి తీసుకువచ్చేలా ఈ ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన కొరియన్ కనకరాజు ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్ అయినట్లు సమాచారం. సెప్టెంబర్ రెండో వారంలో ఈ మూవీ ఓటీటీలోకి రానున్నట్లు



## గత సీజన్ మిస్ అయ్యింది.. ఈసారి మాత్రం పక్కా!

బుల్లితెర ప్రేక్షకుల ఫేవరెట్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ కొత్త సీజన్ ప్రారంభోత్సవానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఈసారి తెలుగుతో పాటు హిందీ, కన్నడం, తమిళం, మలయాళం తదితర భాషల్లో ఒకేసారి బిగ్ బాస్ గ్రాండ్ లాంఛింగ్ ఉండనుంద. ఇక తెలుగులో పదో సీజన్ కావడంతో ఈసారి ఈ రియాలిటీ షోపై భారీ అంచనాలు ఉన్నాయి. కంటెస్టెంట్ల ఎంపిక మొదలు గేమ్స్, టాస్కుల నిర్వహణలో ఈసారి సరికొత్త పద్దతులు, రూల్స్ ను అవలంభించనున్నట్లు టాక్. ఈ నేపథ్యంలో బిగ్‌బాస్ తెలుగు 10వ సీజన్ లో కంటెండర్స్ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. సోషల్ మీడియాలో అయితే చాలా మంది సెలబ్రిటీల పేర్లు వినిపిస్తున్నాయి. పల్లవి గౌడ, తేజస్విని గౌడ, కావ్యశ్రీ, వాసంతి కృష్ణన్ భర్త పవన్ కళ్యాణ్ జబర్దస్త్ ఫేమ్ ఎక్స్‌ప్రెస్ హరి, నూకరాజు, రాకింగ్ రాకేష్, ఆట సందీప్ భార్య జ్యోతి, నందూస్ వరల్డ్ నందూ, రాయల్ మెక్ రమణ, శివ్, కడలి సత్యనారాయణ ఇలా చాలా మంది పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఈ లిస్టులో ఓ అందాల యాంకరమ్మ పేరు కూడా చేరింది. ఆమె మరెవరో కాదు వర్షిణీ సౌందర రాజన్.మొన్నటివరకు సినిమాలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోలతో బిజీ బిజీగా గడిపింది వర్షిణి. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పెద్దగా టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లేవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్షిణీ బిగ్ బాస్ 10లోకి వెళ్లనుందని గట్టిగా ప్రచారం జరుగుతోంది. సెలబ్రిటీ కేటగిరీ కంటెస్టెంట్ల లిస్టులో వర్షిణి పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. ఇప్పటికే బిగ్ బాస్ నిర్వాహకులు వర్షిణీని సంప్రదించారని, అందుకు ఆమె కూడామొన్నటివరకు సినిమాలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోలతో బిజీ బిజీగా గడిపింది వర్షిణి. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పెద్దగా టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లేవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్షిణీ బిగ్ బాస్ 10లోకి వెళ్లనుందని గట్టిగా ప్రచారం జరుగుతోంది. సెలబ్రిటీ కేటగిరీ కంటెస్టె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని టాక్. కాగా బిగ్ బాస్ తెలుగు సీజన్ 4 నుంచి దాదాపు ప్రతి సీజన్‌లోనూ వర్షిణి పేరు చర్చకు వచ్చింది. అయితే వివిధ కారణాలతో ఆమె బిగ్‌బాస్ హౌస్‌లోకి రాలేదు. అయితే ఇప్పుడు మాత్రం వర్షిణీ కచ్చితంగా హౌస్ లోకి అడుగు పెట్టనుందని తెలుస్తోంది. కాగా వర్షిణీ యాంకర్ గానే కాకుండా నటిగానూ సత్తా చాటింది. పలు సినిమాలు, వెబ్ సిరీసుల్లోనూ నటించింది. గ్లామర్ పరంగానూ ఈముద్దుగుమ్మకు నెట్టింట మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.